క్లుప్తంగా

చల్మెడ ఆధ్వర్యంలో హెల్త్ సర్వే



మాట్లాడుతున్న బీఆర్ఎస్ నాయకులు

రుద్రంగి: కరీంనగర్ చల్మెడ ఆనందరావు జనరల్ ఆస్పత్రి ఆధ్వర్యంలో రుద్రంగి మండలంలో సోమవారం నుంచి మూడురోజులు నిర్వహించే హెల్త్‌సర్వేను మండల ప్రజలు సద్వినియోగం చేసుకుని, ఆనారోగ్యపరమైన సమస్యలను వైద్యసిబ్బందికి తెలపాలని బీఆర్ఎస్ నాయకుడు కేసిరెడ్డి నర్సారెడ్డి తెలిపారు. కార్యక్రమంలో నాయకులు మాడిశెట్టి ఆనందం, నర్సయ్య, గణేశ్, లచ్చిరెడ్డి, తదితరులు ఉన్నారు.

ఎమ్మెల్యేను కలిసిన జిల్లా అధ్యక్షుడు



పుష్పగుచ్ఛం అందిస్తున్న సంతోష్‌కుమార్

వేములవాడఅర్బన్: వేములవాడ ఎమ్మెల్యే చెన్నమనేని రమేశ్ బాబును ఆయన నివాసంలో రాజన్న సిరిసిల్ల జిల్లా టీయూడబ్ల్యూజే ఐజేయూ జిల్లా అధ్యక్షుడు దండి సంతోష్‌కుమార్ ఆదివారం మర్యాదపూర్వకంగా కలిశారు. జిల్లా అధ్యక్షుడిగా ఏకగ్రీవంగా ఎన్నికైన సంతోష్‌కు ఎమ్మెల్యే శుభాకాంక్షలు తెలిపారు. వేములవాడ, కోనరావుపేట, రుద్రంగి మండలాలకు చెందిన జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలను కేటాయించాలని ఎమ్మెల్యేను కోరారు. అర్హులైన జర్నలిస్టులందరికీ ఇళ్ల స్థలాలను కేటాయిస్తానని హామీ ఇచ్చినట్లు పేర్కొన్నారు.

క్రీడలతో మానసికోల్లాసం



సామగ్రి అందిస్తున్న వైస్‌చైర్మన్

కోనరావుపేట: గ్రామీణ ప్రాంతాల్లోని యువకులు అన్నిరంగాలతో పాటు క్రీడల్లోనూ రాణించాలన్నారు. మండలంలోని వట్టిమల్లలో క్రీడాకారులకు డ్రెస్‌కోడ్ పంపిణీ చేసి మాట్లాడారు. ప్రతిఒక్కరూ క్రీడాస్ఫూర్తిని కలిగిఉండాలని గ్రామాల్లో ఏర్పాటుచేస్తున్న గ్రామీణ క్రీడాప్రాంగణాలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు కార్యక్రమంలో సర్పంచ్ కొమ్ము స్వప్న దేవరాజ్, క్రీడాకారులు దర్శనాల శేఖర్, జెట్టి మహేందర్, ఎండీ.షరీఫ్, దర్శనాల రవి, శేషు, రాజేందర్ తదితరులు పాల్గొన్నారు.

కల్యాణలక్ష్మి చెక్కులు పంపిణీ



చెక్కు అందిస్తున్న కౌన్సిలర్ రవికుమార్

సిరిసిల్లటౌన్: పేదింటి ఆడబిడ్డ పెళ్లికి రాష్ట్ర సర్కారు కల్యాణలక్ష్మి కానుక అందించింది. ఆదివారం సిరిసిల్ల పట్టణం 25వ వార్డులో భారత్ అర్చన, తడిగొప్పుల రవలికి కళ్యాణలక్ష్మి చెక్కులు ఒక్కొక్కటి రూ.1,00,116 చొప్పున రెండు చెక్కులను వార్డు కౌన్సిలర్ కుడిక్యాల రవికుమార్ అందించారు. బీఆర్ఎస్ వార్డుకమిటీ అధ్యక్షుడు భారత్ దత్తాద్రి, ఉపాధ్యక్షుడు కొలిపాక రాజేశం, నాయకులు శ్రావణ్ పాల్గొన్నారు.

చందాలతో బాలుడి అంత్యక్రియలు

తంగళ్లపల్లి: మండలంలోని మండెపల్లి డబుల్ బెడ్రూం(కేసీఆర్‌నగర్) సముదాయానికి చెందిన గాజుల బన్నీ (12) దివ్యాంగుడు కిడ్నీ సంబంధిత వ్యాధితో చికిత్సపొందుతూ ఆదివారం మృతిచెందాడు. నిరుపేద కుటుంబం కావడంతో దాతలు సాయంచేయగా చందాలు పోగుచేసి దహన సంస్కారాలు నిర్వహించారు.

నూతన నియామకం



నియామక పత్రం అందిస్తున్న ప్రతాప రామకృష్ణ

సిరిసిల్లటౌన్: బీజేపీ జిల్లా చేనేత సెల్ కోకన్వీనర్‌గా జిల్లా కన్వీనర్ తడుక విజయ్‌కుమార్‌ను నియమించారు. ఈమేరకు నియామక పత్రాన్ని ఆదివారం జిల్లా అధ్యక్షుడు ప్రతాప రామకృష్ణ అందించారు. నాయకులు సంగీతం శ్రీనివాస్, దాసరి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

'కార్తె'లు దాటుతున్నా..

కానరాని వర్షాలు

- వర్షాల కోసం రైతుల ఎదురుచూపు
- ఎండలకు మాడిపోతున్న వరినారు



ఎండలకు మాడిపోయిన వరినారు

వేములవాడఅర్బన్: ఖరీఫ్ సీజన్ ప్రారంభమైనప్పటికీ తొలకరి చినుకులు పడకపోవడంతో రైతులు ఉదయన్నే లేచి ఆకాశం వైపు చూస్తున్నారు. కార్తెలు దాటుతున్న కాలం కానరావడం లేదని.. ఏంచేయాలో తెలియక రైతులు అయోమయంలో పడుతున్నారు. ప్రతీ సంవత్సరం రోహిణి కార్తెలో వర్షాలు పడడంతో దుక్కులు సిద్ధంచేసి విత్తనాలు నాటుకునేవారు. ఈ ఏడాది రోహిణి కార్తె దాటి మృగశిర కార్తె కూడా వెళ్లిపోతున్నా వర్షాలు కురవడం లేదని రైతులు అంటున్నారు. వేములవాడ మండలంలో వరి 5,500 ఎకరాలు, పత్తి 3,500 ఎకరాలు, వేములవాడ రూరల్ మండలంలో 10వేల ఎకరాల్లో వరి, 4వేల ఎకరాల్లో పత్తి సాగుచేయనున్నట్లు మండల వ్యవసాయశాఖ అధికారులు చెబుతున్నారు.

మృగశిర కార్తెలో వరినార్లు

రోహిణికార్తెలో వరినార్లు పోస్తే పంటలు బాగా పండుతాయని నార్లు పోస్తుంటారు. ఈ ఏడాది కాలం కలిసిరాకపోవడంతో మృగశిరకార్తె సగం పాదానికి వరినార్లు పోశారు. విపరీతమైన ఎండలకు వరినారు అంతంతే మొలకెత్తింది. మొలకెత్తిన వరినారు కూడా ఎండలకు మాడిపోతుందని రైతులు ఆవేదన చెందుతున్నారు. వానదేవుడు ఎప్పుడు కరుణిస్తాడోనని అన్నదాతలు వేడుకుంటున్నారు.

సగానికి పైగా పత్తి విత్తనాలు

వర్షాలు ఎలాగైనా కురుస్తాయనే ఆశతో రైతులు సగానికి పైగా పోడి దుక్కిలోనే విత్తనాలు నాటారు. కాని వర్షాలు కురవపోవడంతో పెట్టిన విత్తనాలున్నాయా.. లేక మాడిపోయాయా అని రైతులు అయోమయంలో ఉన్నారు. ఇప్పటికైనా వర్షాలు కురిస్తే సగం వరకు విత్తనాలు మొలకెత్తే అవకాశం ఉందని రైతులు వరుణుడి రాకకోసం ఆశగా ఎదురు చూస్తున్నారు.

విత్తనాలు పెట్టి వారమైంది



రోహిణి కార్తెలోనే ప్రతిసారి విత్తనాలు నాటుతున్నాం. కానీ ఈ సారి మృగశిరకార్తెలో విత్తనాలు నాటాం. అయినప్పటికీ వర్షాలు కురవడం లేదు. విత్తనాలునాటి వర్షాల కోసం ఎదురు చూస్తున్నాం.

– పోచవేణి నాగరాజు, రైతు, నాంపల్లి

వరినార్లు ఎండుతున్నాయి



ప్రతీ సంవత్సరం మృగశిర కార్తెలో వరినార్లు పోస్తాం. ఈసారి మృగశిర కార్తెలో వరినార్లు పోశాం. ఎండలకు వరినారు మొలకెత్తలేదు. మొలిచిన కొద్ది వరినారు చనిపోతుంది. వర్షాల కోసం ఎదురుచూడాల్సివస్తోంది.

– చిర్రం శ్రీనివాస్, రైతు, వేములవాడ

వర్షాలు కురిసిన తర్వాత విత్తాలి



రైతులు సుమారు 4 సెంటీమీటర్ల వర్షం కురిసిన తర్వాతే విత్తనాలు నాటాలి. బోర్ల వద్ద వరినార్లు పోసుకోవాలి. ఎండలకు వరినార్లు మొలకెత్తడం కష్టమే రైతులు తొందరపడి విత్తనాలు, వరినార్లు పోయాకూడదు.

– సాయికిరణ్, ఏవో, వేములవాడ

కాంగ్రెస్ అధికారంలోకి వస్తే..

- రూ.2 లక్షల రుణమాఫీ
- కాంగ్రెస్ నియోజకవర్గ ఇన్‌చార్జి కేకే మహేందర్‌రెడ్డి



మొర్రాపూర్ తండాలో మాట్లాడుతున్న కేకే

ముస్తాబాద్: కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే రైతులకు రూ.2లక్షల పంట రుణాలను మాఫీ చేస్తుందని సిరిసిల్ల నియోజకవర్గ ఇన్‌చార్జి కేకే మహేందర్‌రెడ్డి అన్నారు. ముస్తాబాద్ మండలం మొర్రాపూర్ తండాలో కాంగ్రెస్ జెండాను ఆదివారం ఆవిష్కరించారు. వివిధ పార్టీలకు చెందిన 40 మంది కాంగ్రెస్‌లో చేరగా వారికి కండువాలు కప్పి ఆహ్వానించారు. ఈ సందర్భంగా కేకే మాట్లాడుతూ.. బీఆర్ఎస్ హామీలను మరిచిందన్నారు. కాంగ్రెస్ అధికారంలోకి రాగానే రైతు రుణమాఫీతోపాటు రెండు లక్షల ఉద్యోగాలు కల్పిస్తామన్నారు. రూ.500లకే గ్యాస్ సిలిండర్ ఇస్తామని, మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం కల్పిస్తామన్నారు. రాబోయేఎన్నికల్లో కాంగ్రెస్‌ను గెలిపించేందుకు ప్రజలు సిద్ధంగా ఉన్నారన్నారు. కాంగ్రెస్ మండల అధ్యక్షుడు యెల్ల బాల్‌రెడ్డి, భుక్యా రమేశ్,బదావత్ ప్రవీణ్, మాలోత్ సురేందర్, భుక్యా మహేశ్,సంతోష్, నరేశ్,అనిల్, తులసమ్మ, మీరవ్వ సురేశ్, జాన్, బీమ్‌నాయక్, పంతులునాయక్, నారాయణ, శంకర్, రాజా, రాము పాల్గొన్నారు.

నాలుగు గ్రామాల్లో జెండా ఆవిష్కరణ

వీర్నపల్లి: మండలంలోని రంగంపేట, ఎర్రగడ్డ తండా, అడవిపదిర, లాల్‌సింగ్ తండా నాలుగు గ్రామాల్లో ఆదివారం కాంగ్రెస్ రాష్ట్ర నాయకుడు కేకే మహేందర్‌రెడ్డి పార్టీ జెండాను ఆవిష్కరించి మాట్లాడారు. ఈ సందర్భంగా 18 మంది యువకులు పార్టీలో చేరగా వారికి పార్టీ కండువా కప్పి ఆహ్వానించారు. కార్యక్రమంలో మండల అధ్యక్షుడు భూత శ్రీనివాస్, నాయకులు శివరామకృష్ణ, లక్ష్మణ్, తిరుపతి, కార్యకర్తలు పాల్గొన్నారు.

బాధిత కుటుంబాలకు సీఎంఆర్ఎఫ్ వరం



చెక్కు అందిస్తున్న సర్పంచ్ గౌతంరావు

ముస్తాబాద్: ఆపదలో ఉన్న బాధిత కుటుంబాలకు సీఎం సహాయనిధి వరం లాంటిదని పోతుగల్ సర్పంచ్ తన్నీరు గౌతంరావు అన్నారు. పోతుగల్‌లో ముగ్గురు లబ్ధిదారులకు రూ.98వేల విలువైన సీఎంఆర్ఎఫ్ చెక్కులను ఆదివారం పంపిణీ చేశారు. సర్పంచ్ మాట్లాడుతూ.. మంత్రి కేటీఆర్ చొరవతో వందలాది కుటుంబాలను సీఎం సహాయనిధితో ఆదుకుంటున్నారన్నారు. మాజీ ఎంపీపీ అక్క రాజు శ్రీనివాస్, ఎంపీటీసీ బాలకిషన్, ఉపసర్పంచ్ మంజుల, రమేశ్, రేపాక బాలనర్సు, మహిపాల్, దేవరాజు, గీస శంకర్ పాల్గొన్నారు.



సీఎంఆర్ఎఫ్ చెక్కు అందిస్తున్న నాయకులు

వీర్నపల్లి: మండలంలోని గర్జనపల్లిలో ఆదివారం సీఎంఆర్ఎఫ్ చెక్కులను పంపిణీ చేశారు. లబ్ధిదారులు గుంటుకు రాజు రూ.25వేల చెక్కును పంపిణీ చేశా రు. కార్యక్రమంలో గ్రామ అధ్యక్షుడు గొల్లపల్లి రా జు, సర్పంచ్ గొర్రె కరుణ, సీనియర్ నాయకులు న లిమేటి చంద్రం, సింగిల్‌విండో డైరెక్టర్ గజ్జల ఆనందం, దొబ్బల సుధీర్, పెంట దేవరాజు, అంబేడ్కర్ సంఘం అధ్యక్షుడు నలిమేటి నాగరాజు, అభినవేణి సంతోష్, దావసురేందర్, బీఆర్ఎస్ సోషల్ మీడి యా కోఆర్డినేటర్ చిరంజీవి తదితరులు పాల్గొన్నారు.

వాహనాల తనిఖీ

వేములవాడరూరల్: మండలంలోని ఫాజుల్‌నగర్‌తోపాటు పలుగ్రామాల్లో ఎస్సై నాగరాజు ఆధ్వర్యంలో వాహన తనిఖీలు ఆదివారం నిర్వహించారు. ఈ సందర్భంగా బ్రీత్ ఎనలైజర్‌తో డ్రంకెన్‌డ్రైవ్ టెస్టులు చేశారు. ధ్రువీకరణ పత్రాలు లేని వాహనాలకు జరిమానా విధించారు.

ఎల్లారెడ్డిపేట: మండలంలోని రాచర్లగొల్లపల్లి, రాగట్లపల్లి వద్ద ఆదివారం పోలీసులు విస్తృతంగా వాహన తనిఖీలు నిర్వహించారు. బండి పేపర్లు, నంబర్ ప్లేట్ లేని వాహనాలను స్వాధీనం చేసుకుని స్టేషన్‌కు తరలించారు. సరైన ధృవపత్రాలు, మద్యం తాగి వాహనాలు నడుపుతున్న వారికి జరిమానాలు విధించారు. ప్రతి వాహనదారుడు రోడ్డు భద్రత నియమాలు పాటించాలని, మైనర్లకు వాహనాలు ఇస్తే తల్లితండ్రులపై కేసులు నమోదు చేస్తామన్నారు. తనిఖీల్లో ఎస్సైప్రేమ్‌దీప్,సిబ్బంది పాల్గొన్నారు.



బ్రీత్ ఎనలైజర్‌తో పరీక్షిస్తున్న ఎస్సై నాగరాజు

అదుపుతప్పి ధాన్యం లారీ బోల్తా

- డ్రైవర్‌కు స్వల్ప గాయాలు
- అధిక లోడ్ సైడ్ బర్మ్స్ లేక పోవడంతో ప్రమాదానికి గురైన లారీ



బోల్తా పడిన ధాన్యం లారీ

చందుర్తి: మండలంలోని బండపల్లి గ్రామంలో ధాన్యం లోడుతో వెళ్తున్న లారీ అదుపుతప్పి బోల్తాపడింది. గ్రామస్తుల కథనం ప్రకారం.. బండపల్లిలోని ధాన్యం కొనుగోలుకేంద్రంలో ధాన్యం లోడ్‌వేసుకుని వేములవాడ రూరల్ మండలం మర్రిపల్లి రైస్‌మిల్లుకు లారీలోడ్‌తో వెళ్తుండగా గ్రామంలో విద్యుత్ వైర్లు తగులుతాయని, లారీని తారురోడ్డు కిందికి దించేక్రమంలో బోల్తాపడింది. ఈప్రమాదంలో లారీ డ్రైవర్ సత్తయ్య లారీ క్యాబిన్‌లో ఇరుక్కుపోయాడు. దీంతో గ్రామస్తులు లారీ అద్దం పగుల గొట్టి బయటకుతీశారు. డ్రైవర్ సత్తయ్య తలకు స్వల్ప గాయమైంది. చివరి లోడ్ కావడంతో లారీలో 850 బస్తాలకు బదులు 960 బస్తాలు లోడ్‌వేసినట్లు తెలిసింది. లారీ ఓవర్ లోడ్‌కు తోడు తారురోడ్డు పోసి సైడ్ బర్మ్స్ నిర్మించకపోవడంతో లారీ అదుపుతప్పి బోల్తా పడిందని గ్రామస్తులు చెబుతున్నారు.

ఊరూరా మంచినీళ్ల పండుగ



గూడెంలో ప్రజాప్రతినిధులు, అధికారుల ర్యాలీ



విజేతకు బహుమతి అందిస్తున్న దృశ్యం



గోపాల్‌రావుపల్లెలో ర్యాలీ తీస్తున్న దృశ్యం



తంగళ్లపల్లిలో ర్యాలీలో పాల్గొన్న అధికారులు, ప్రజాప్రతినిధులు

వేములవాడఅర్బన్/ఇల్లంతకుంట/తంగళ్లపల్లి/వీర్నపల్లి/ముస్తాబాద్/బోయినపల్లి/కోనరావుపేట/రుద్రంగి: రాష్ట్ర అవతరణ దశాబ్ది వేడుకల్లో భాగంగా ఆదివారం మంచినీళ్ల పండుగ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా మిషన్ భగీరథ అధికారులు వాటర్ ట్యాంకుల వద్ద రంగవల్లులతో అందంగా అలంకరించారు. అనంతరం గ్రామాల్లో ర్యాలీ తీశారు. నాడు నేడు అంటూ మంచినీళ్ల కష్టాలను ప్రస్తుత పరిస్థితిని వివరించేలా ఫ్లెక్సీలు ఏర్పాటుచేసి గ్రామస్తులకు వివరించారు. గ్రామాల్లోని మహిళలు, విద్యార్థులకు మిషన్ భగీరథ నీటి ట్యాంక్‌ల వద్ద ముగ్గుల పోటీలు నిర్వహించి విజేతలకు బహుమతులు అందించారు. ఈ సందర్భంగా గ్రామస్తులు మిషన్ భగీరథ అధికారులను, సిబ్బందిని శాలువాతో ఘనంగా సన్మానించారు. ఇల్లంతకుంటలో ఎంపీపీ వెంకటరమణారెడ్డి, తంగళ్లపల్లిలో ఎంపీపీ పడిగెల మానస, వీర్నపల్లిలో ఎంపీపీ భూల, బోయినపల్లి మండలంలోని జగ్గారావుపల్లిలో ఎంపీపీ పర్లపల్లి వేణుగోపాల్, రుద్రంగి సర్పంచ్ తర్రె ప్రభలత ఆధ్వర్యంలో మంచినీళ్ల పండుగ కార్యక్రమాన్ని నిర్వహించగా అధికారులు, ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.



రుద్రవరంలో నిర్వహించిన ముగ్గుల పోటీలు



ర్యాలీ తీస్తున్న అధికారులు, ప్రజా ప్రతినిధులు



ఎల్లారెడ్డిపేటలో ర్యాలీలో పాల్గొన్న అధికారులు

గంగపుత్రుల సంబురం



రుద్రంగి అచ్చయ్య కుంట చెరువులో చేపలు పడుతున్న గంగపుత్రులు

రుద్రంగి: వేసవి ఎండలు మండుతున్నాయి. దీంతో చెరువుల్లోని నీటిశాతం తగ్గిపోతోంది. అయితే చెరువులోని చేపలను పట్టేందుకు ఆదివారం రుద్రంగి గంగపుత్రులు అచ్చయ్యకుంట చెరువులోకి దిగారు. చెరువులోని పెద్దపెద్ద చేపలు తమ వలలకు చిక్కుతుండడంతో సంబురపడ్డారు. తమవెంట వచ్చిన చిన్నారులు వలలకు చిక్కిన చేపలను ఎత్తుకుని సంబరపడ్డారు.







నూతన కార్యవర్గం ఎన్నిక



మండెపల్లిలో ఎన్నికైన నూతన కార్యవర్గ సభ్యులు

తంగళ్లపల్లి: మండలంలోని మండెపల్లి కురుమ గొల్ల సేవాసంఘం నూతన కార్యవర్గాన్ని ఆదివారం ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా అమరగొండ మొండయ్య, ఉపాధ్యక్షుడిగా బండి రాజు, ప్రధానకార్యదర్శిగా ఒగ్గు దేవయ్య, కోశాధికారిగా పాపరవేని మల్లేశం, కార్యవర్గ సభ్యులుగా ముద్దాల రాజయ్య ఒగ్గు ఎల్లయ్య, బండి వీరయ్య ఎన్నికయ్యారు. తమపై నమ్మకంతో ఎన్నుకున్న సభ్యులకు కృతజ్ఞతలు తెలిపారు.

నూతన కమిటీ నియామకం..



సుంకెపల్లిలో ఎన్నికైన నూతన కమిటీ సభ్యులు

వేములవాడఅర్బన్: వేములవాడ మండలం సంకెపల్లి గ్రామంలో తెలంగాణ బీసీ సంక్షేమ సంఘం యూత్ కమిటీని ఆదివారం నియమించారు. అధ్యక్షుడిగా రెడ్డవేణి శ్యామ్, ఉపాధ్యక్షుడిగా బుర్ర వినయ్, ప్రధానకార్యదర్శిగా రెడ్డవేణి మధు, కార్యదర్శిగా పోచంపల్లి సాయి, సంయుక్త కార్యదర్శిగా అభిని నియమించారు. కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు బత్తుల మహేందర్, వేములవాడ నియోజకవర్గ విద్యార్థి విభాగం అధ్యక్షుడు నాంపల్లి అరవింద్, వంశీ, వినయ్, రాకేశ్, హరీశ్ తదితరులు ఉన్నారు.

రాజన్న సేవలో మహిళా కాంగ్రెస్ రాష్ట్ర అధ్యక్షురాలు



ఆశీర్వచనం అందుకుంటున్న సునీతారావు

వేములవాడ: రాజన్నను మహిళా కాంగ్రెస్ రాష్ట్ర అధ్యక్షురాలు సునీతారావు ఆదివారం దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఆలయ అధికారులు వారికి ప్రత్యేక దర్శనం కల్పించారు. అనంతరం వేదోక్త ఆశీర్వచనం గావించారు. ఆమెవెంట రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పాత సత్యలక్ష్మి, నాయకురాళ్లు గడ్డం రేణుక, పందిళ్ల దేవేంద్ర, తోట లహరి ఉన్నారు.

నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

ముస్తాబాద్: మండలంలోని మోహినికుంటలో విద్యుత్‌సబ్ స్టేషన్ మరమ్మతుల దృష్ట్యా.. విద్యుత్ సరఫరాలో సోమవారం అంతరాయం ఉంటుందని సెస్ ఏఈ మహేశ్ తెలిపారు. మోహినికుంట సబ్‌స్టేషన్ పరిధిలోని మోహినికుంట, మద్దికుంట, వెంకట్రావుపల్లె గ్రామాలలో ఉదయం 10 నుంచి మధ్యాహ్నం 3గంటల వరకు కరెంట్ సరఫరా నిలిపివేస్తున్నామన్నారు.

ఎమ్మెల్యే పరామర్శ

ఇల్లంతకుంట: మండలంలోని అనంతగిరి గ్రామానికి చెందిన పోచమ్మ ఆలయం మాజీ చైర్మన్ రాజా రాం తండ్రి నారాయణ ఇటీవల ఆనారోగ్యంతో మృతిచెందగా ఆదివారం ఎమ్మెల్యే రసమయి బాలకిషన్ రాజారాంను పరామర్శించారు. ఆయనవెంట బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు పల్లె నర్సింహారెడ్డి, ఎంపీటీసీ పర్శరాం, ఉపసర్పంచ్ బాలకిషన్ తదితరులున్నారు.